# ప్రభాత ఉదయం

తెలుగు దినపత్రిక



**రిపోర్టర్లు కావలెను**

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా
రిపోర్టర్లు కావలెను.

ఉదయం

సంప్రదించండి
ఫోన్: 93910 89608



సంపుటి: 3 | సంచిక: 23 | పేజీలు: 4 | వెల: రూ.3/- | సోమవారం 5 మే 2025 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి


## దేశాన్ని నాశనం చేయాలనుకునే వారికి

# తగిన రీతిలో బుద్ధి చెబుతాం



### అది నా బాధ్యత- మీరు కోరుకున్నది కచ్చితంగా జరుగుతుంది: రాజ్‌నాథ్ సింగ్ కీలక వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ, మే 4 (ప్రభాత ఉదయం):** భారత్- పాకిస్థాన్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్న వేళ కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు. దేశాన్ని నాశనం చేయాలనుకునే వారికి తగిన రీతిలో బుద్ధి చెబుతామని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. దేశ సరిహద్దుల భద్రతతో పాటు సైనికులను కాపాడటం రక్షణ మంత్రిగా తన బాధ్యత అన్నారు. ఢిల్లీలో జరిగిన సనాతన సంస్కృతి జాగరణ్ మహోత్సవంలో పాల్గొన్న ఆయన భారత్ శక్తి దాని సాయుధ దళాలల్లోనే కాదని, దేశ సంస్కృతి, ఆధ్యాత్మికతలో కూడా ఉందన్నారు. ఆర్థికంగా, సాంస్కృతికంగా, ఆధ్యాత్మికంగా బలంగా మారినప్పుడే వికసిత భారత్ లక్ష్యాన్ని సాధించిన వాళ్లమవుతామన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ పని తీరు, పట్టుదల గురించి అందరికీ తెలుసన్న రాజ్‌నాథ్, ఆయన నాయకత్వంలో ప్రజలు కోరుకున్నది కచ్చితంగా జరిగి తీరుతుందని తాను హామీ ఇస్తున్నానన్నారు. ఇటీవల పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో భారత్- పాకిస్థాన్ సరిహద్దుల్లో ఉద్రిక్త పరిస్థితులు, పాక్‌పై ప్రతీకార చర్యలను కేంద్రం పరిశీలిస్తున్న వేళ రాజ్‌నాథ్ వ్యాఖ్యలు ఆసక్తికరంగా మారాయి. "మన వీర సైనికులు ఎల్లప్పుడూ దేశ భౌతిక స్వరూపాన్ని కాపాడుతుంటే, రుషులు, జ్ఞానులు దేశ ఆధ్యాత్మిక రూపాన్ని

..మిగతా 2లో



## భాగ్యనగరానికి

# కొత్త అందాలు

### మిస్ వరల్డ్ పోటీల కోసం జిగేల్ మనేలా మెరవనున్న హైదరాబాద్
### ప్రపంచ సుందరీమణుల పోటీలకు సిద్ధమవుతున్న హైదరాబాద్
### రహదారులు, కూడళ్లు సుందరీకరణ - హైటెక్ సిటీ అంతా అందాలే

**హైదరాబాద్, మే 4 (ప్రభాత ఉదయం):** మహానగరం ప్రపంచ సుందరీమణుల పోటీలకు ముస్తాబవుతోంది. రహదారులు, కూడళ్లు, పర్యాటక కేంద్రాలు, ముఖ్యమైన భవాలను అందంగా తీర్చిదిద్దేందుకు జీహెచ్ఎంసీ నడుంబిగించింది. అందాల భామలు, అతిథులు తిరిగే రహదారులపై గుంతల్లేకుండా చూసుకోవడం, లేన్ మార్కింగ్, కాలిబాటలు, కూడళ్ల సుందరీకరణ, పచ్చదనం ఏర్పాట్లను యుద్ధప్రాతిపదిన

..మిగతా 2లో

## మెరుగైన కనెక్టివిటీ కోసం..

# రూ.5,413 కోట్ల ప్రాజెక్టులు

### కిషన్ రెడ్డి ఆసక్తికర ట్వీట్



**హైదరాబాద్, మే 4 (ప్రభాత ఉదయం):** తెలంగాణ రాష్ట్రంలో రహదారి మౌలిక సదుపాయాల కల్పనకు అతిపెద్ద ముందడుగు పడిందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం ఆయన ఎక్స్ వేదికగా ఒక ప్రకటన విడుదల చేశారు. కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ

..మిగతా 2లో



## అంబర్ పేట్ ఎస్టీపీని సందర్శించిన సిఎస్

తుది దశకు మురుగు నీటి శుద్ధి కేంద్రాల నిర్మాణాలు

ఎస్టీపీల నుంచి దుర్వాసన కట్టడికి సాంకేతికత వినియోగం

జూన్ నాటికీ పూర్తి చెయ్యడానికి కసరత్తు

జలమండలి ఎండీ అశోక్ రెడ్డి వెల్లడి

పాల్గొన్న జీహెచ్ ఏంసి, హెచ్ఎండిఏ కమీషనర్లు..

2






# దేశాన్ని నాశనం చేయాలనుకునే వారికి తగిన రీతిలో బుద్ధి చెబుతాం

మొదటి పేజీ తరువాయి...

పరిరక్షిస్తున్నారు. ఒక వైపు మన సైనికులు యుద్ధ భూమిపై పోరాడుతుంటే, సాధువులు జీవన భూమిపై పోరాడుతున్నారు. దేశ సరిహద్దుల భద్రతతో పాటు సైనికులను కాపాడటం నా బాధ్యత. దేశంపై దాడికి ప్రయత్నించేవారికి తగిన రీతిలో బదులివ్వడం నా విధి. మీకు మన ప్రధాని గురించి బాగా తెలుసు. ఆయన వర్కింగ్ స్టైలేంటో, పట్టుదల ఏంటో తెలుసు. ఆయన సారథ్యంలో మీరు కోరుకున్నది కచ్చితంగా జరుగుతుందని మీకు హామీ ఇస్తున్నా. భారత్ శక్తి సాయుధ దళాల్లోనే కాదు. దాని సంస్కృతి, ఆధ్యాత్మికతలోనూ ఉంది" జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో హిందూ పర్యాటకులే లక్ష్యంగా పాక్ ఉగ్రవాదులు దాడులకు పాల్పడ్డారు. ముష్కరులు సృష్టించిన మారణహోమంలో 26 మంది అసువులు బాసారు. దీనితో భారత్-పాక్‌ల మధ్య ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. ఈ నేపథ్యంలో రాజ్ నాథ్ సింగ్ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.



# భాగ్యనగరానికి కొత్త అందాలు

మొదటి పేజీ తరువాయి...

పూర్తి చేయాలని కమిషనర్ ఆర్.వి. కర్ణన్ ఆదిశగా యంత్రాంగానికి ఆదేశాలు సైతం జారీ చేశారు.ఇప్పుడిప్పుడే ప్రపంచ సుందరి పోటీల్లో పాల్గొనేవారు ఇప్పటికే నగరానికి చేరుకోవడం ప్రారంభించారు.పోటీదారులు, అతిథులు శంషాబాద్ విమానాశ్రయం నుంచి నగరంలోకి చేరుకునే అన్ని రోడ్లను బల్దియా చక్కదిద్దుతోంది. అటువైపు వెళ్లే రోడ్లు, చుట్టుపక్కల ప్రాంతాలను ముస్తాబు చేయాలని నిర్ణయం తీసుకుంది. రోజంతా పారిశుద్ధ్య నిర్వహణకు జోనల్, సర్కిళ్ల స్థాయిలో కమిటీలు వేసింది. 151 కి.మీ. రోడ్లను కేంద్ర కార్యాలయం మ్యాపింగ్ చేసి, పర్యవేక్షణకు ఉన్నతాధికారులను బాధ్యులుగా నియమించింది. ప్రచారం సైతం : ప్రపంచ సుందరి పోటీలకు సంబంధించిన ప్రచార కార్యక్రమాలను సైతం జీహెచ్ఎంసీ చేపట్టబోతోంది. నగరంలో ఉన్న 250 బస్టాపులపై ఫ్లెక్సీ బోర్డులు, పలు వారసత్వ కట్టడాలు, రహదారుల్లో రూ.1.8 కోట్లతో ఎల్ఈడీ విద్యుద్దీపాల ఏర్పాటు, సెల్ఫీ పాయింట్లు, ఇతరత్రా ఏర్పాట్లు పురోగతిలో ఉన్నాయి.హైటెక్ సిటీ ప్రాంతమంతా అందాలే : పోటీదారులు, అతిథులు ఆ పరిధిలోని వేర్వేరు ప్రాంతాల్లో విహరించే అవకాశం ఉండటంతో రూ.1.89 కోట్లతో పైవంతెనలపై క్రాష్ బారియర్లు, రోడ్లు విభాగినులు, కాలిబాటలకు రంగులు సైతం వేస్తున్నారు. యూటర్న్‌లు, రహదారులకు మరమ్మతులు,లేన్ మార్కింగ్ చేస్తున్నారు. చౌమహల్లా ప్యాలెస్,చార్మినార్, తదితర ప్రాంతాలనూ అతిథులు సందర్శిస్తారని అధికారులు చెబుతున్నారు. అక్కడా మరమ్మతులు చేస్తున్నట్లు జీహెచ్ఎంసీ చెప్పింది.



# మెరుగైన కనెక్టివిటీ కోసం.. రూ.5,413 కోట్ల ప్రాజెక్టులు

మొదటి పేజీ తరువాయి...

ఈ నెల 5 వ తేదీన రూ. 5,413 కోట్ల విలువైన వివిధ రహదారి ప్రాజెక్టులను ప్రారంభించనున్నారని, భూమిపూజ చేయనున్నారని తెలిపారు. ఈ రహదారి ప్రాజెక్టులు తెలంగాణ రాష్ట్రంలో కనెక్టివిటీని మెరుగుపరుస్తాయని, ఆర్థిక వృద్ధిని పెంపొందిస్తాయని, ఉపాధి అవకాశాలను కల్పిస్తాయని వివరించారు. దృఢమైన, భవిష్యత్ అవసరాలను తీర్చగలిగే మౌలిక సదుపాయాల కల్పన ద్వారా నరేంద్ర మోడీ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి నిరంతర సహకారాన్ని అందిస్తూనే ఉంటుందని వివరించారు. సిర్పూర్-కాగజ్‌నగర్ ప్రాజెక్టు విలువ రూ.3,862 కోట్లు ఉంటుందని తెలిపారు. రూ.3694 కోట్ల వ్యయంతో 123 కిలోమీటర్ల పొడవున నిర్మించిన రహదారుల ప్రారంభోత్సవం, రూ.168.47 కోట్ల వ్యయంతో 8.1 కిలోమీటర్ల పొడవున నిర్మించనున్న రహదారికి భూమిపూజ నిర్వహించనున్నట్లు తెలిపారు. హైదరాబాద్ ప్రాజెక్టు విలువ రూ. 1,552.91 కోట్లు అని తెలిపారు. రూ.895.64 కోట్ల వ్యయంతో 22.57 కిలోమీటర్ల పొడవున నిర్మించిన రహదారుల ప్రారంభోత్సం, రూ.657.27 కోట్ల వ్యయంతో 20.87 కిలోమీటర్ల పొడవున నిర్మించనున్న రహదారికి భూమి పూజ చేయనున్నట్లు పేర్కొన్నారు.

# అంబర్ పేట్ ఎస్టీపీని సందర్శించిన సిఎస్





**తుది దశకు మురుగు నీటి శుద్ధి కేంద్రాల నిర్మాణాలు**
**ఎస్టీపీల నుంచి దుర్వాసన కట్టడికి సాంకేతికత వినియోగం**
**జూన్ నాటికీ పూర్తి చెయ్యడానికి కసరత్తు**
**జలమండలి ఎండీ అశోక్ రెడ్డి వెల్లడి**
**పాల్గొన్న జీహెచ్ ఏంసి, హెచ్ఎండిఏ కమీషనర్లు..**

హైదరాబాద్, మే4(ప్రభాత ఉదయం) ఎస్టీపీల నిర్మాణ ప్రాజెక్టు ప్యాకేజ్-1లో భాగంగా అంబర్ పేట్ లో నిర్మిస్తున్న 212.5 ఎమ్మెల్డీ సీవరేజి ట్రీట్‌మెంట్ ప్లాంట్(ఎస్టీపీ) నిర్మాణ పనులను రాష్ట ప్రధాన కార్యదర్శి రామ కృష్ణ రావు సందర్శించారు. ఇటీవల భాద్యతలు స్వీకరించిన రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి హైదరాబాద్ నగరంలో పురోగతిలో ఉన్న పలు అభివృద్ధి పథకాలతో పాటు జలమండలి నిర్మిస్తున్న ఎస్టీపీ పనుల పురోగతిని పరిశీలించారు. మొదటగా పిటియూ(ప్రైమరీ ట్రీట్మెంట్ యూనిట్)ను సందర్శించిన రాష్ట ప్రధాన కార్యదర్శి.. ఐఎన్‌డీ, స్ప్లిటర్ బాక్స్, కనెక్టింగ్ చానెల్స్ ఎస్బిఆర్ బేసిన్స్, సిసిటి తదితర పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. దానికి.. జలమండలి ఎండీ అశోక్ రెడ్డి మురుగు శుద్ధి ప్రక్రియ, వివిధ దశలు వివరిస్తూ.. జూన్ లో ఎస్టీపీ పనులను వేగంగా పూర్తి అందుబాటులోకి తెచ్చేలా చర్యలు తీసుకుంటామని, ఈ ఎస్టీపీ ప్రాజెక్టు పూర్తి చేస్తే దేశంలో 98 శాతం సీవరేజి ట్రీట్‌మెంట్ చేస్తున్న ఏకైక నగరంగా హైదరాబాద్ నిలవనుందని తెలియజేసారు. జీహెచ్ఎంసీలోనే కాకుండా ఓఆర్ఆర్ పరిధిలో అమృత్ 2.0 ప్రాజెక్టు భాగంగా మరో 39 ఎస్టీపీలను నిర్మాణం చేపట్టడానికి ప్రణాళికల సిద్ధం చేశామని.. ప్రస్తుతం టెండర్ దశలో ఉందని ఈ సందర్భంగా అశోక్ రెడ్డి సీఎస్ కు వివరించారు.ఈ సందర్భంగా సీఎస్ రామ కృష్ణ రావు.. ఎస్టీపీల్లో వెలువడే దుర్వాసన వాళ్ళ ప్రజలకు ఇబ్బంది రాకుండా చర్యలు తీసుకోవాలి సూచించారు. నివాసాల సమీపంలో ఉన్న ఎస్టీపీల చుట్టూ నివసించే ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఎస్టీపీ నుంచి దుర్వాసన రాకుండా కట్టడి చేసేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు అశోక్ రెడ్డి చెప్పారు. దీనికోసం విదేశీ సాంకేతికతను వినియోగిస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఇప్పటికే వినియోగంలో ఉన్న 339 ఎంఎల్డీల పాత ఎస్టీపీ అవుట్ లెట్ వద్ద శుద్ధి చేసిన నీటిని పరిశీలించిన సీఎస్.. వాటర్ క్వాలిటీ చూసి సంతృప్తి చెందారు. ఎస్టీపీల్లో మురుగు శుద్ధిలోని ప్రతి దశ జలమండలి ప్రధాన కార్యాలయానికి సానుసంధానం అనుసంధానం కావడంతో.. వాటిని ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో పర్యవేక్షిస్తామని... పిసిబి సైతం ఆన్లైన్లో వివరాలు అందుబాటులో ఉంటాయని ఈ సందర్భంగా సీఎస్ రామ కృష్ణ రావు కు అధికారులు చెప్పారు.

**ఎస్టీపీ ప్రాజెక్టు వివరాలు:**

హైదరాబాద్ మహానగరంలో మురుగు నీటి వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. హైదరాబాద్ అర్బన్ అగ్లోమెరేషన్ పరిధిలో ప్రస్తుతం రోజూ 1950 మిలియన్ గ్యాలన్ల మురుగు నీరు ఉత్పన్నమవుతోంది. ఇందులో జీహెచ్ఎంసీ ప్రాంతంలో 1650 మిలియన్ గ్యాలన్లు ఉత్పన్నమవుతోంది. ఇప్పటికే 25 ఎస్టీపీల ద్వారా 772 మిలియన్ గ్యాలన్ల మురుగు నీటిని శుద్ధి చేస్తున్నారు. ఇక మిగిలిన 878 మిలియన్ గ్యాలన్ల మురుగు నీటిని శుభ్రం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా 31 నూతన మురుగు నీటి శుద్ధి కేంద్రాలను (ఎస్టీపీ)ల నిర్మాణాలు చేపట్టింది. వీటిని నిర్మించే బాధ్యతను జలమండలిపై పెట్టింది. రూ.3,866.21 కోట్ల వ్యయంతో 3 ప్యాకేజీల్లో 5 సర్కిళ్లలో నిర్మిస్తున్నారు. వీటి నిర్మాణం ద్వారా 100 శాతం మురుగును శుద్ధి చేయడమే కాకుండా.. పరివాహక ప్రాంతాల్లో మురుగు ప్రవాహాన్ని నిరోధించడం, శుద్ధి చేసిన నీటిని మానవేతర అవసరాలకు వినియోగించవచ్చు. అంతేకాకుండా భూగర్భ జలాలు కలుషితం కాకుండా.. పర్యావరణం, ప్రజారోగ్యం పై ఎలాంటి దుష్ఫలితాలు ఉండవు. ఇవి పూర్తయి అందుబాటులోకి వస్తే.. రోజూ ఉత్పత్తయ్యే మురుగును 100 శాతం శుద్ధి చేసే తొలి నగరంగా దక్షిణాసియాలోనే హైదరాబాద్ ఖ్యాతికెక్కుతుంది. ఈ 31 ఎస్టీపీలు అందుబాటులోకి వస్తే.. నగరంలో మురుగు సమస్యకు పరిష్కారం లభిస్తుంది. వీటి ద్వారా రోజూ 1259.50 మిలియన్ లీటర్ల మురుగు నీటిని శుద్ధి చేయవచ్చు. అధునాతన సీక్వెన్సింగ్ బ్యాచ్ రియాక్టర్ టెక్నాలజీతో కొత్త ఎస్టీపీల నిర్మాణం జరుగుతోంది.

జలమండలి ఎస్టీపీ ప్రాజెక్టులో భాగంగా నిర్మిస్తున్న వాటిల్లో.. ఇప్పటికే 11 ఎస్టీపీలు (దుర్గం చెరువు -7 ఎమ్మెల్డి , కోకాపేట-15 ఎమ్మెల్డి, మిరాలం-1-41.5 ఎమ్మెల్డి, పెద్ద చెరువు-17.5 ఎమ్మెల్డి, నల్లచెరువు- 86.5 ఎమ్మెల్డి, నాగోల్- 320ఎమ్మెల్డి, మియాపూర్-పటేల్‌చెరువు-7ఎమ్మెల్డి, సఫిల్‌గూడ-5.5 ఎమ్మెల్డి, ఖాజాకుంట-20ఎమ్మెల్డి, ఫతేనగర్-133ఎమ్మెల్డి, వెన్నెలగడ్డ-10ఎమ్మెల్డి) ప్రారంభమయ్యాయి. మరో 6 ఎస్టీపీలు నిర్మాణం పూర్తి చేసుకుని ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయి. వీటిలో శివాలయనగర్-14ఎమ్మెల్డి, నల్లగండ్ల-7ఎమ్మెల్డి, ముల్లకతువ చెరువు-25ఎమ్మెల్డి, అత్తాపూర్-1-64ఎమ్మెల్డి, అంబర్‌పేట్-212.50ఎమ్మెల్డి, పాలపిట్ట పార్క్-7ఎమ్మెల్డి ఎస్టీపీలున్నాయి. మిగిలిన 3 ఎస్టీపీలను రైన్బో విస్టా- 43.5 ఎమ్మెల్డి, రామచెరువు -30ఎమ్మెల్డి, అత్తాపూర్వార్-2 40ఎమ్మెల్డి ఎస్టీపీలను జూన్ 2025 నాటికి నిర్మాణం పూర్తి చేస్తారు.

**సీక్వెన్సింగ్ బ్యాచ్ రియాక్టర్ టెక్నాలజీ :**

అధునాతన సీక్వెన్సింగ్ బ్యాచ్ రియాక్టర్ టెక్నాలజీతో కొత్త ఎస్టీపీల నిర్మాణం జరుగుతోంది. మెట్రో నగరాల్లో స్థలాభావం ఉంటుంది కాబట్టి ఎస్బిఆర్ టెక్నాలజీతో నిర్మాణం అనువుగా ఉంటుంది. వీటి వల్ల ఒకే ఛాంబర్లో ఐదు స్టేజీల మురుగునీటి శుద్ధి ప్రక్రియ జరిగి.. తక్కువ విస్తీర్ణంలో ఎక్కువ నీటిని శుద్ధి చేయవచ్చు. దేశంలో వినియోగిస్తున్న వివిధ బయోలాజికల్ ట్రీట్ మెంట్ పద్ధతుల కంటే ఈ ఎస్బిఆర్ విధానానికి తక్కువ ఖర్చు అవడమే కాకుండా.. మురుగునీటి శుద్ధి మెరుగ్గా జరుగుతుంది. ఇది తేలికైన విధానం. ఈ కార్యక్రమంలో పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ కార్యదర్శి ఇలంబర్తి, జలమండలి ఎండీ అశోక్ రెడ్డి, ఈడి మయాంక్ మిట్టల్, హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, జిహెచ్ఎంసి కమీషనర్ కర్ణన్ లతో పాటు జలమండలి ప్రాజెక్టు డైరెక్టర్ సుదర్శన్, సీజీఎంలు ప్రభు, వినోద్ భార్గవ, సుజాత, జీఎంలు సుబ్రహ్మణ్యం, శ్యాం సుందర్ నాయక్, వివిధ శాఖల ఉన్నతాధికారులు ఉన్నారు.

# ఆపరేషన్ కగార్ ఆగదు

## మావోయిస్టులు ఆయుధాలు వీడాల్సిందే.. లొంగిపోవాల్సిందే





హైదరాబాద్, మే 4 (ప్రభాత ఉదయం): కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆపరేషన్ కగార్ పై హాట్ కామెంట్స్ చేశారు. ఆపరేషన్ కగార్ ఆగదు మావోయిస్టులు ఆయుధాలు వీడాల్సిందే లొంగిపోవాల్సిందేనని తేల్చిచెప్పారు. ఈ సందర్భంగా బండి మాట్లాడుతూ.. మావోలతో చర్చలు జరిపే ప్రసక్తే లేదు.. నక్సల్స్ హింసలో ఎందరో లీడర్లు చనిపోయారు%ా% పోలీసులు చనిపోయారు%ా% అప్పుడు చర్చల గురించి.. మావోయిస్టులకు మద్దతుగా కేసీఆర్, రేవంత్ ఎందుకు మాట్లాడలేదు.. మావోయిస్టు పార్టీ నిషేధ సంస్థ వారితో చర్చలు ఉండవు.

పాకిస్తాన్ పౌరులను గుర్తించి వెనక్కి పంపే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాలదే%ా% వారు కేంద్రంతో సహకరించాలి.. తెలంగాణలో కాంగ్రెస్ చేసిన కులగణనకి కేంద్ర చేసే గణన కి చాలా తేడా ఉంటది.. ఆరు గ్యారంటీలను అమలు చేయలేక పోయింది రేవంత్ సర్కార్.. తుపాకీ చేతపట్టి అమాయకులను పొట్టనపెట్టుకున్నోళ్లతో చర్చలు ఉండవ్.. మావోయిస్టులను నిషేధించిందే కాంగ్రెస్.. కాంగ్రెస్, బీజేపీ, టీడీపీసహా ఎంతో మంది నాయకులను మందుపాతరలు పెట్టి చంపినోళ్లు నక్సల్స్.. అమాయక గిరిజనులను ఇన్ ఫార్మర్ల నెపంతో అన్యాయంగా కాల్చి చంపి ఎన్నో కుటుంబాలకు మానసిక క్షోభ మిగిల్చిన వాళ్లు మావోయిస్టులు.

తుపాకీ వీడనంత వరకు మావోయిస్టులతో చర్చల ఊసే ఉండదు.. కేంద్ర కులగణన నిర్ణయం చారిత్రాత్మకం.. కాంగ్రెస్ విజయమని చెప్పడం విడ్డూరం.. కాంగ్రెస్ కులగణన సర్వేకు, మోదీ కులగణనకు పొంతనే ఉండదు.. కాంగ్రెస్ కులగణనతో బీసీలకు తీవ్ర అన్యాయం జరిగింది.. బీసీల జనాభాను తగ్గించి చూపారు.. కాంగ్రెస్ మాయమాటలను జనం నమ్మడం లేదు.. 6 గ్యారంటీల అమలులో వైఫల్యాన్ని పక్కదోవ పట్టించేందుకే కాంగ్రెస్ డ్రామాలాడుతోంది..

పాస్ పోర్టు లేని విదేశీయులను గుర్తించి పంపిస్తున్నాం.. రోహింగ్యాలపై కాంగ్రెస్ వైఖరి ఏమిటో చెప్పాలి. శాంతి భద్రతల సమస్యను రాజకీయం చేయడం సరికాదు.. కాళేశ్వరంపై ఎన్డీఎస్ఏ నివేదిక ఇచ్చినా చర్యలెందుకు తీసుకోవడం లేదు.. కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒక్కటే.. ఆ రెండు పార్టీలు సిగ్గు లేకుండా మావోయిస్టులతో చర్చలు జరపాలని పోటీలు పడుతున్నారు.. నక్సల్స్ తో మాటల్లేవు%ా% మాట్లాడుకోవడాల్లేవ్ అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు.



# త్రివిధ దళాధిపతులతో ప్రధాని వరుస సమావేశాలు

న్యూఢిల్లీ, మే 4 (ప్రభాత ఉదయం): ప్రధాని నరేంద్ర మోదీతో భారత ఎయిర్ చీఫ్ మార్షల్ అమర్‌ప్రీత్ సింగ్ భేటీ అయ్యారు. ఢిల్లీలోని ప్రధానమంత్రి నివాసంలో ఈ సమావేశం జరిగింది. పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత సరిహద్దుల్లో ఉక్త్ర పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో ఈ సమావేశం ప్రాధాన్యం సంతరించుకుంది. ఇక, ఉగ్రదాడి అనంతరం దాయా దేశాన్ని భారత్ అన్ని వైపుల నుంచి గ్బంధనం చేస్తున్న విషయం తెలిసిందే. విడతల వారీగా తీసుకుంటున్న పలు నిర్ణయాలతో పాక్‌ను ఉక్కిరి బిక్కిరి చేస్తోం. దీంతో భారత్ ఎప్పుడు దాడి చేస్తోందనని పాక్ వణికిపోతోంది. మరోవైపు, భారత్ చర్యలపై ప్రధాని మోదీ వరుసగా ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా భారత్ ఎయిర్ చీఫ్ మార్షల్‌తో భేటీ అయ్యారు. నేవీ చీఫ్ అడ్మిరల్ దినేష్ కే త్రిపాఠితో కూడా మోదీ సమావేశమైన విషయం తెలిసిందే. అలాగే ఉగ్రదాడి నేపథ్యంలోనే భద్రతా వ్యవహారాల కేబినెట్ కమిటీ భేటీ కూడా జరిగిం. ఉగ్రవాదులపై చర్యలు తీసుకునేందుకు త్రివిధ దళాలకు ఈ భేటీలో కేంద్రం పూర్తి స్వేచ్ఛను ఇచ్చింది. యుద్ధ సన్నద్ధతలో భాగంగా ఉత్తరప్రదేశ్‌లోని గంగా ఎక్స్‌ప్రెస్‌వేపై వాయుసేన యుద్ధ విమానాల ల్యాండిరగ్, టేకాఫ్ విన్యాసాలను నిర్వహించింది.

# రష్యా నుంచి... ఇగ్లా-ఎస్ స్వల్ప శ్రేణి క్షిపణుల రాక

## భారత్‌కు చేరిన తొలి విడత ఆయుధాలు

న్యూఢిల్లీ మే 4 (ప్రభాత ఉదయం): భారత రక్షణ వ్యవస్థను మరింత పటిష్ఠం చేసే శగా కీలక అడుగు పడిర. పొరుగు దేశాల నుంచి పొంచి ఉన్న ముప్పును సమర్థంగా ఎదుర్కొనేందుకు, ముఖ్యంగా స్వల్ప శ్రేణి వాయు రక్షణ సామర్థ్యాన్ని గణనీయంగా పెంచుకునేందుకు భారత్ చర్యలు చేపట్టిం. ఇందులో భాగంగా రష్యా నుంచి అత్యాధునిక ఇగ్లా-ఎస్ వెరీ షార్ట్ రేంజ్ ఎయిర్ డిఫెన్స్ క్షిపణులను సేకరించిం. ఇప్పటికే కొంత స్టాక్ భారత్‌కు చేరగా, వీటిని వినియోగానికి సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. సైనిక దళాలకు ప్రభుత్వం క్పంచిన అత్యవసర సేకరణ అధికారాలను ఉపయోగించి ఈ క్షిపణులను కొనుగోలు చేసినట్లు తెలుస్తోంది. కొన్ని వారాల క్రితమే ఈ ఆయుధ వ్యవస్థలు భారత్‌కు చేరాయి. శత్రువులకు చెందిన యుద్ధ విమానాలు, హెకాప్టర్లు, మానవరహిత డ్రోన్లు వంటి గగనతల లక్ష్యాలను తక్కువ ఎత్తులోనే గుర్తించి, ధ్వంసం చేయగల శక్తి ఈ ఇగ్లా-ఎస్ క్షిపణులకు ఉంది. ప్రాథమిక సమాచారం ప్రకారం, సుమారు రూ. 260 కోట్ల వ్యయంతో ఈ కొనుగోలు జరిగినట్లు అంచనా. ముఖ్యంగా దేశ పశ్చిమ సెక్టార్‌లోని సరిహద్దుల వెంబడి వీటిని మోహరించే అవకాశాలున్నాయని రక్షణ వర్గాలు సూచిస్తున్నాయి. ఈ క్రమంలోనే, వాయు రక్షణ సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేసేందుకు భారత సైన్యం తాజాగా మరో ముందడుగు వేసిం. ఫాస్ట్ ట్రాక్ ప్రొక్యూర్‌మెంట్ పద్ధతిలో కొత్తగా 48 లాంచర్లు, 90 ఇగ్లా-ఎస్ క్షిపణుల కొనుగోలు కోసం టెండర్‌ను విడుదల చేసిం. ఈ ఆయుధ వ్యవస్థలు ఇప్పటికే భారత వాయుసేన అమ్ముల పొదిలో కూడా ఉండటం గమనార్హం. దళాలను నిరంతరం యుద్ధ సన్నద్ధతతో ఉంచడంలో భాగంగా ఆయుధాలు, విడిభాగాల సేకరణను ఫాస్ట్‌ట్రాక్ పద్ధతిలో చేపట్టడం ఇటీవల కాలంలో పెరిగింది. భారత సైన్యం 1990ల నుంచే ఇగ్లా క్షిపణులను వినియోగిస్తోంది. కాలక్రమేణా వీటిని ఆధునీకరించి ఇగ్లా-ఎస్ వెర్షన్‌ను అభివృద్ధి చేశారు. ముఖ్యంగా, పొరుగున ఉన్న పాకిస్థాన్ సైన్యం పలు రకాల డ్రోన్లు, మానవరహిత వైమానిక వాహనాలను వినియోగిస్తున్న నేపథ్యంలో, వాటిని సమర్థంగా ఎదుర్కోవడానికి ఇగ్లా-ఎస్ వంటి స్వల్ప శ్రేణి క్షిపణులు అత్యంత కీలకమని భావిస్తున్నారు.

### ఈ నెల 16న ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం

# నాన్ టీచింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఎన్నికలు

### పోటీ చేస్తున్న రెండు ప్యానెల్‌లు పోటా పోటీగా ప్రచారాలు



రాజేంద్రనగర్ లోని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం



ఎం శ్రీనివాస్ యాదవ్



ఎం శ్రీనివాస్ యాదవ్ ప్యానెల్



పి. మహేష్



పి మహేష్ ప్యానెల్

బుద్వేల్, మే4(ప్రభాత ఉదయం): దేశంలోనే ప్రతిష్ఠాత్మకమైన ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం నాన్ టీచింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ గుర్తింపు సంఘం కోసం ఎన్నికలను నిర్వహిస్తున్నారు. వర్శిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ ఆల్దాస్ జానయ్య నేతృత్వంలో అందుకోసం ఏప్రిల్ 23న నోటిఫికేషన్ విడుదల చేశారు. ఏప్రిల్ 25, 26వ తేదీలలో నామినేషన్లు పూర్తయ్యాయి. ఈ నెల 16న ఎన్నికలు జరుగనున్నాయి. ఎన్నికల కోసం పోటీ చేయడానికి ఉద్యోగులు రెండు ప్యానెల్ లుగా విడిపోయి పోటీ పడుతున్నారు. నాన్ టీచింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఎన్నికల నిర్వహణ భాధ్యతలను వర్శిటీ సీనియర్ ప్రొఫెసర్ గా ఉన్న డాక్టర్ శ్రీధర్ ను నియమించారు. ఆయనకు తోడుగా మరో సీనియర్ ప్రొఫెసర్ లతీఫ్ ఎన్నికల నిర్వహణ బాధ్యతలను చూడనున్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వ్యవసాయ విశ్వవిద్యాలయానికి ఉన్న రాజేంద్రనగర్, వరంగల్, అశ్వారావుపేట్, జగిత్యాల్, రుద్రూర్, పాలెం, సంగారెడ్డి, సిరిసిల్ల లతో పాటు మరొక ప్రాంతంలో పోలింగ్ నిర్వహించనున్నారు. అందుకోసం ఆయా కేంద్రాలలో ఎన్నికల నిర్వహణ అధికారులను నియమించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 695 మంది ఉద్యోగులు ఈ ఓటింగ్ లో పాల్గొననున్నారు. ఈ ఎన్నికల ఓట్ల లెక్కింపు ను ఈ నెల 17న రాజేంద్రనగర్ లో నిర్వహించనున్నారు.

**పోటీలో రెండు ప్యానెల్ లు :**

ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం నాన్ టీచింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ గుర్తింపు సంఘం ఎన్నికలలో రెండు ప్యానెల్ లు తలపడుతున్నాయి. వారిలో గతంలో వర్శిటీ నాన్ టీచింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షుడుగా కొనసాగిన ఎం శ్రీనివాస్ యాదవ్ ప్యానెల్ ఒకటైతే, మరొకటి గతంలో నాన్ టీచింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ లో ఉపాధ్యక్షునిగా పనిచేసిన పి.మహేశ్ ప్యానెల్ లు ఉన్నాయి.

**శ్రీనివాస్ యాదవ్ ప్యానెల్ లో....**

ఎం.శ్రీనివాస్ యాదవ్ అధ్యక్షుడుగా ఉన్న ప్యానెల్ లో అసోసియేట్ ప్రెసిడెంట్ గా ఎం.రాజు, ఉపాధ్యక్షుడుగా ఎం.దశరథ్. ప్రధాన కార్యదర్శిగా ఎస్.జయరామ్, సంయుక్త కార్యదర్శిగా జి.పరమేశ్, కార్యనిర్వాహక కార్యదర్శిగా ఎస్.రవీందర్ రెడ్డి , సాంస్కృతిక, క్రీడల కార్యదర్శిగా ఎం.శ్రీనివాస్ రెడ్డి, సాంకేతిక విభాగం కార్యదర్శి గా జి.సులోచన, కోశాధికారిగా ఎస్.కె నజీర్ లు పోటీలో ఉన్నారు.

**పి. మహేశ్ ప్యానెల్ లో....**

పి.మహేశ్ అధ్యక్షుడుగా ఉన్న ప్యానెల్ లో అసోసియేట్ ప్రెసిడెంట్ గా ఎస్ శ్రీనివాస్, ఉ పాధ్యక్షునిగా ఎం.క్రిష్ణ, ప్రధాన కార్యదర్శిగా ఎస్.అమృత్ రెడ్డి , సంయుక్త కార్యదర్శి గా సీహెచ్ శ్రీధర్, కార్యనిర్వాహక కార్యదర్శిగా సోమ కవిత, క్రీడలు, సాంస్కృతిక కార్యదర్శిగా మహ్మద్ జహంగీర్, సాంకేతిక విభాగం కార్యదర్శిగా జే. ప్రియాంక, కోశాధికారిగా బి.స్వప్నారెడ్డిలు పోటీలో ఉన్నారు.

**జిల్లాలలో ప్రచారాలు**

తమ కు కేటాయించిన గుర్తులను పట్టుకుని ముందుగా వరంగల్, మదిర, అశ్వారావుపేట్, జగిత్యాల్, కరీంనగర్, రుద్రూర్, పాలెం, సంగారెడ్డి, సిరిసిల్ల లలో రెండు ప్యానెల ల నుంచి పోటీ చేస్తున్న వారు ప్రచారం చేస్తున్నారు. ఆ తర్వాత రాజేంద్రనగర్ క్యాంపస్ లో ప్రచారం చేయనున్నట్లు ఎం.శ్రీనివాస్ యాదవ్, పి.మహేశ్ లు తెలిపారు.



హైదర్ గూడ నివాసి జి చంద్రయ్య ను సన్మానిస్తున్న డ్రైనేజీ సిల్ట్ కార్టింగ్ అసోసియేషన్ సభ్యులు

## పారిశుధ్య నిర్వాహణలో భాగస్వాములతున్న సిల్ట్ కార్టింగ్ వెహికిల్ ఓనర్స్‌కు ప్రభుత్వం అండగా నిలబడాలి

బుద్వేల్, మే4(ప్రభాత ఉదయం): తెలంగాణ రాష్ట్రంలో పారిశుధ్య నిర్వాహణ లో దళిత బందు పథకం ద్వారా లబ్ది పొంది సిల్ట్ కార్టింగ్ పనులు చేస్తున్న వారికి ప్రభుత్వం ప్రోత్సహించి చేయూత నివ్వాలని ఆ సంఘం నాయకులు శ్రీనివాస్, జి.చంద్రయ్య, రాంచందర్, జానయ్య, ఆరింట్ల విశాల్ లు కోరారు. నగరంలో జరిగిన తెలంగాణ సిల్డ్ వెహికిల్స్ ఓనర్స్ అసోసియేషన్ సమావేశంలో రెండు సంవత్సరాలుగా రాజేంద్రనగర్ సర్కిల్ లో జలమండలి సహకారంతో డ్రైనేజీలలో మట్టిని తీసి పారిశుధ్య నిర్వాహణ లో భాగస్వామ్యం అవుతు ప్రజల ఆరోగ్యాలను కాపాడుతున్న జి.చంద్రయ్య ను ఆదివారం సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పారిశుధ్య నిర్వాహణ లో ఎంతో కష్టమైనప్పటికి డ్రైనేజీలలో మురుగును తీసి శుభ్రం చేస్తు, ఆ మట్టిని దూరంగా పావేయడంతో పాటు ప్రజలకు ఎలాంటి అనారోగ్య సమస్యలు రాకుండ చూసున్న సిల్ట్ కార్టింగ్ సిబ్బందికి ప్రభుత్వం అండగా ఉండాలన్నారు. ప్రజలు కూడా డ్రైనేజీ కాలువలలో ప్లాస్టిక్ కవర్లు. చెత్త చెదారం వేయకుండ తమ ఇంటి వద్దకు వచ్చే స్వచ్చ ఆటోలకు చెత్తను, ప్లాస్టిక్ కవర్లను అందజేసినట్లయితే వర్షాకాలంలో డ్రైనేజీలు శుభ్రంగా ఉండి ప్రజలకు ఇబ్బందులు కలుగకుండ ఉంటాయన్నారు. దళిత బందు పథకం ద్వారా సిల్ట్ కార్టింగ్ వాహనాలు పొంది పారిశుధ్య పనులు చేపడుతున్న ప్రతి ఒక్కరు కూడా బాధ్యతగా పనిచేసి ప్రభుత్వానికి పేరు తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిల్డ్ వెహికిల్స్ ఓనర్స్ అసోసియేషన్ నాయకులు ఎర్రోళ్ల ప్రశాంత్, దర్గ కిషోర్, మల్లికార్జున్, నర్సింగ్ రావు తదితరులు పాల్గొన్నారు.






మమత - మహేందర్ వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదిస్తున్న హెూం శాఖ మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పి సబితా ఇంద్రారెడ్డి

మమత - మహేందర్ దంపతులను ఆశీర్వదిస్తున్న రాజేంద్రనగర్ సర్కిల్ జర్నలిస్టులు

# ఘనంగా మాజీ కౌన్సిలర్ ఎస్ వెంకటేశ్ కుమార్తె వివాహం

బుద్వేల్, మే 4(ప్రభాత ఉదయం) : కురుమ సంఘం రాష్ట్ర నాయకులు, బీ ఆర్ ఎస్ మైలార్ దేవుపల్లి డివిజన్ అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్ ఎస్ వెంకటేశ్ బి శోభ ల కుమార్తె వివాహం జి. లావణ్య బిఆనంద్ ల కుమారుడు మహేందర్ తో ఆదివారం ఘనంగా జరిగింది. సాతంరాయి బి శంషాబాద్ ల మధ్యలో గల రాజ్ మహల్ ఫంక్షన్ హాల్ లో జరిగిన ఈ శుభ కార్యానికి హెూంశాఖ మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పి సబితా ఇంద్రారెడ్డి, యువ నాయకుడు, బీ ఆర్ ఎస్ రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డి లు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. వివాహ వేడుకలకు ప్రభాత ఉ దయం తెలుగు దినపత్రిక మేనేజింగ్ డైరెక్టర్ మేకల దామోదర్ రెడ్డి, సూర్యలేఖ దినపత్రిక మేనేజింగ్ డైరెక్టర్ మెక్కొండ ప్రేమ్ రాజ్, రాజేంద్రనగర్ జర్నలిస్టులు అప్పారెడ్డి గూడెం భీమయ్య, బుడిగెల బాబూరావు, గద్దె యాదగిరి, బీ ఆర్ ఎస్ నాయకులు కొలన్ సుభాష్ రెడ్డి, నరేందర్ ముదిరాజ్, సోమ శ్రీనివాస్ గుప్తా, అక్కెం రాఘవేందర్ యాదవ్, నోముల రాము యాదవ్, ఎడ్లకాడి సూర్యం, కొంపల్లి జగదీష్, వివిధ పార్టీల నాయకులు ఎ. మాధవ్ రెడ్డి, కె. రఘు గౌడ్, అడికె అర్జున్, కె. కృష్ణమా చారి, డి. సత్యనారాయణ ముదిరాజ్, పి. సంతు గౌడ్, కొండమీది హరినాథ్ , రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కె రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



విశ్వగురు బసవేశ్వర స్వామీ జయంతి లో పాల్గొన్న బీజేపీ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జి, కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి

## ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక మార్గంలో నడుచుకోవాలి

బుద్వేల్, మే4(ప్రభాత ఉదయం) : ప్రజలు ఆధ్యాత్మిక మార్గంలో నడుచుకున్నప్పుడు తప్పు పనులు చేయడానికి దూరంగా ఉంటారని, దైవ చింతన మనిషిలో సత్ప్రవర్తనను కలుగచేస్తుం దని బీజేపీ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జీ, మైలార్దేవుపల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాసరెడ్డి అన్నారు. మైలార్దేవుపల్లి డివిజన్ బృందావన్ కాలనీలో ఆదివారం నిర్వహించిన విశ్వగురు బసవేశ్వర స్వామీ 892 జయంతి ఉత్సవాలలో ఆయన పాల్గొని స్వామీ వారిని దర్శిం చుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, లింగాయత్ కమిటీ సభ్యులు ఐక్యతతో బసవేశ్వర జయంతిని ఎంతో ఘనంగా నిర్వహించారని అభినందించారు. భగవంతున్ని ఆశీస్సులు ప్రజలం దరిపై ఉండాలని ప్రార్థించానన్నారు. రాబోయే రోజులలో మరింత ఘనంగా బసవేశ్వరుని జయం తి వేడుకలను నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు పాండు యాదవ్, రావుల భాస్కర్, నోముల సత్యం, శ్రీకాంత్ రెడ్డి , సుబాష్ బిరాదర్, శ్రీకాంత్, చిన్నప్ప, సంజయ్, సవానంద్, శివానంద్, పింటు, శరణు, అమర్ కలవ, అమ్రేశ్, పవన్, హరి, మల్లికార్జున్, శేఖర్, నర్సింగ్, శంకర్ రెడ్డి, లోకేశ్, శివరాజ్, అమర్ తదితరులు పాల్గొన్నారు.



సబితమ్మ




హెూంశాఖ మాజీ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డి

# సబితమ్మ సల్లంగా ఉండాలి

### నేడు హెూంశాఖ మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పి సబితా ఇంద్రారెడ్డి జన్మదిన వేడుకలు

బుద్వేల్, మే 4 (ప్రభాత ఉదయం): రంగారెడ్డి జిల్లా ప్రజలకు అమ్మగా.... రాజకీయాలలో ధీర వనిత గా...ఆపదలో తన వద్దకు వచ్చే వారికి అండగా నిలిచే తల్లిగా పేరు తెచ్చుకున్న హెూం శాఖ మాజీ మంత్రి వర్యులు, మహేశ్వరం ఎమ్మెల్యే పి సబితా ఇంద్రారెడ్డి నిండా నూరేళ్లు చల్లంగా ఉండాలి. ఈనెల 5వ తేదీన సోమవారం జన్మదినం జరుపుకుంటున్న సబితమ్మ కు భగవంతుడు ఆయురారోగ్యాలు , సుఖ సంతోషాలు, సిరి సంపదలు ఇచ్చి కాపాడాలి. ఎమ్మెల్యేగా, మంత్రిగా సబితమ్మ అందరికీ అందుబాటులో ఉండి సేవలు అందించాలని గుర్తు చేసుకున్నారు.





## కులగణన చేపట్టిన రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ నాయకులు

వరంగల్ మే 4 ,(ప్రభాత ఉదయం బ్యూరో): వరంగల్ నగరంలోనికాజిపేట్ 47వ డివిజన్ బాపూజీ నగర్ వద్ద కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ , ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , వరంగల్ పశ్చిమ నియజక వర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా స్వీట్స్ పంచుకొని సంబరాలు చేసుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన వెంటనే కుల గణన చేస్తామని చెప్పినమాట, ఇచ్చిన ప్రకారం కులాల జనాభా ప్రకారం హక్కులు దక్కాలని తెలంగాణలో చేస్తానని చెప్పినారు. అదే విధంగా తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన కొద్దీ రోజు లనే 45రోజులలో కులగణన చేపట్టడం జరిగిందన్నారు . భారతదేశంలో కూడా కులగణన జరగాలని రాహుల్ గాంధీ పదే పదే పార్లమెంట్లో ప్రస్తావించారు. దీనికి కేంద్రప్రభుత్వం తలదించి జనగణనతో పాటు కులగణన ఒప్పుకున్నారు. ఇది కాంగ్రెస్ పార్టీ రాహుల్ గాంధీ , తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజయం అని, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి విజయం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో 47 డివిజన్ అధ్యక్షుడు షేక్ అస్గర్ మైసరపు సిరిల్ లారెన్స్ ఇప్ప శ్రీకాంత్ దొంగల కుమారస్వామి ఎండి అలీ భాయ్ భానుచందర్ తిరుపతి శ్రీనివాస్ దార్ల రాజ్ కుమార్ బిడారి రాజేందర్ డిసి మౌళి సల్లూరి నాగేశ్వరరావు వెంకటేష్ సారయ్య ఇమ్రాన్ గడప శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## చికాగో అమరవీరుల స్ఫూర్తితో మహిళలు పోరాడాలి

చెన్నూర్, మే 04. (ప్రభాత ఉదయం) : చెన్నూర్ పట్టణ కేంద్రంలో మే డే వారోత్సవాల సందర్భంగా పోతు దుర్గక్క గెర్రే కాలనీలో సీపీఎం జెండా ఎగరవేశారు. ముఖ్యఅతిథిగా సంకే రవి సిపిఎం జిల్లా కార్యదర్శి హాజరై మాట్లాడుతూ.. కమ్యూనిస్టు పార్టీ పోరాటాల మూలంగా అనేక హక్కులు మహిళాలు పొందడం జరిగింది. కానీ 76 యేండ్లు గా దేశాన్ని పాలించిన కాంగ్రెస్, బీజేపీ, బి ఆర్ ఎస్, పార్టీలు అధికారంలో ఉండి కూడా ఎం చెయ్యలేక పోయాయి పురుషులతో సమానంగా మహిళలకు విద్య, వైద్యం, ఉద్యోగ, రంగాల్లో సమాన హక్కులు, సమాన వేతనం సాధించింది. ఎర్ర జెండా కానీ ఇప్పుడు కేంద్రం బిజెపి ప్రభుత్వం మహిళ హక్కులను కాలరాస్తున్నది. గ్యాస్, నిత్యవసర సరుకుల, ధరలను పెంచడం మహిళలపై భారాలు మోపడం జరుగుతుంది. మరో పక్క కార్మికుల శ్రమను అప్పనంగా దోషుకోడం జరుగుతుంది. మేడే స్ఫూర్తితో మహిళలు తమ సమస్య పరిష్కారం కోసం పోరాడాలి, గేర్రె కాలనీ ఏర్పడి సం.రాలు గడిచిపోయిన రోడ్లు, డ్రైనేజీ, లేకపోవడం చూస్తుంటే పేదల పట్ల పాలకుల ఆలోచన ఎలా ఉందో అర్థం అవుతుంది, అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సంకే రవి సీపీఎం మంచిర్యాల జిల్లా కార్యదర్శి బోడెంకి చందు సీపీఎం చెన్నూర్ ఏరియా కార్యదర్శి జిల్లా కమిటీ సభ్యులు దుంపల రంజిత్ కుమార్, సామల ఉమ రాణి, నాయకులు బొంద్ల సరిత, రాతి పల్లి నగేష్, రమాదేవి, వార్డు ప్రజలు పాల్గొన్నారు.



## నీటి పరీక్ష కేంద్రాలను పరిశీలించిన వరంగల్ సిపి సన్ ప్రీత్ సింగ్

వరంగల్ మే 4,( ప్రభాత ఉదయం బ్యూరో): వరంగల్ నగరంలో ఏర్పాటుచేసిన నీట్ పరీక్షా కేంద్రాలను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ ,ప్రభుత్వ డిగ్రీ కళాశాల పరీక్షా కేంద్రాల వద్ద భద్రత ఏర్పాటుతోపాటు అభ్యర్థులను తనిఖీ చేస్తున్న విధానాన్ని సిపి పరిశీలించారు. ఏసీపిదేవేందర్ రెడ్డి తో పాటు స్థానిక ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.



## వరంగల్ నగరంలోని వేయి స్తంభాల గుడిని సందర్శించిన సుదర్శన స్వామి

వరంగల్ మే 4, (ప్రభాత ఉదయం బ్యూరో): వరంగల్ మహానగరంలో చారిత్రక ప్రసిద్ధి చెందిన వేయి స్తంభాల ఆలయాన్ని భూకైలాస్ కాశి నగరానికి చెందిన సుదర్శన స్వామి సందర్శించారు. ఆదివారం గంగా సప్తమి సందర్భంగా సుదర్శన స్వామి మణికర్ణిక ఘాట్ నుంచి తెచ్చిన గంగాజలంతో శ్రీ రుద్రేశ్వర స్వామి వారికి అభిషేకము నిర్వహించారు. ఈ సందర్భంగా రుద్రేశ్వరుడికి విశేష పూజలు నిర్వహించారు. వేయి స్తంభాల గుడి ప్రధాన అర్చకులు గంగు ఉపేంద్ర శర్మ. మణికంఠ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## అనుమతులు లేని కల్లు దుకాణాలపై ఎక్సైజ్ పోలీసుల దాడులు





గద్వాల జిల్లా ప్రతినిధి, మే 4(ప్రభాత ఉదయం) అనుమతులు లేని తెల్ల కల్లు విక్రయ కేంద్రాలపై గద్వాల ఎక్సైజ్ అధికారులు శనివారం రాత్రి దాడులు నిర్వహించి ముగ్గురు పై కేసులు నమోదు చేయగా 210 లీటర్ల తెల్లకల్లు స్వాధీనం చేసుకుని ధ్వంసం చేశారు. జిల్లా మద్యనిషేధ మరియు ఎక్సైజ్ అధికారి విజయ భాస్కర్ ఆదేశాల మేరకు శనివారం రాత్రి మహబూబ్ నగర్ ఎన్ఫోర్స్మెంట్, గద్వాల జిల్లా టాస్క్ ఫోర్స్ మరియు ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ ఆధ్వర్యంలో గద్వాల మండలం మదనపల్లి, చెనుగోనిపల్లి గ్రామాల్లో అక్రమంగా నిర్వహిస్తున్న కల్లు దుకాణాలపై దాడులు నిర్వహించారు. ఎలాంటి లైసెన్స్ లేకుండా అక్రమంగా కల్లు దుకాణం నిర్వహిస్తున్న మదనపల్లి కి చెందిన ఈడిగ పద్మ, చెనుగోనిపల్లి తెలుగు రాములు, తెలుగు నాగన్న లను అరెస్ట్ చేసి కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎక్సైజ్ సీఐ గణపతిరెడ్డి తెలిపారు. జిల్లా పరిధి లో ఎవరైనా వ్యక్తులు లైసెన్స్ లేకుండా అక్రమంగా కల్లు దుకాణాలు నిర్వహిస్తున్నట్లయితే 8712658869, 87126 58884, 8712658860 నంబర్ల కు సమాచారం అందించాలన్నారు. ఈదాడులో ఎస్ఐలు ఎ.వెంకటేష్, వీరేషలింగం, శివకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## బాలయ్య పద్మభూషణ్ అవార్డు రాష్ట్రపతి నుండి స్వీకరించడంతో అభిమానుల హర్షం

### బాలయ్య యువసేన ఆధ్వర్యంలో జేఎన్టీయూ సర్కిల్ వద్ద మజ్జిగ పంపిణీ



కూకట్‌పల్లి, మే4 (ప్రభాత ఉదయం) నందమూరి బాలకృష్ణ భారత రాష్ట్రపతి నుండి పద్మభూషణ్ అవార్డ్ స్వీకరించిన సందర్భంగా కూకట్ పల్లి బాలయ్య యువసేన ఆధ్వర్యంలో కెపిహెచ్బి జెఎన్ టియు ఎన్ టి ఆర్ విగ్రహం వద్ద కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించి ఆటో కార్మికులకు, ట్రాఫిక్ నియంత్రణ సిబ్బందికి, పాదచారులకి మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో అట్లూరి దీపక్, పవన్ మార్ని, రామకృష్ణ, పొట్లూరి, రాజేష్ పొట్లూరి, కోటి అత్తోట, రాజేష్ సాదోజు, విక్రం, కొండల్ రావు, మదన్ మోహన్, మురళీకృష్ణ, గోపికృష్ణ కాకర్ల, కొల్లూరి శ్రీను, మణిదీప్, విజయ్, సాయి, వెంకీ, బొప్పన ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ కాళేశ్వరంలో 25 కోట్లతో పుష్కర ఘాట్ పనులు

### ఈనెల 15 నుండి 26 వరకు పుష్కరాలు

వరంగల్ మే 4 ,(ప్రభాత ఉదయం బ్యూరో): ఉమ్మడి వరంగల్ జిల్లా జయశంకర్ భూపాలపల్లి మహాదేవపూర్ మండలం కాళేశ్వరంలో ఈనెల 15 నుండి 26 వరకు జరగనున్న పుష్కరాల కోసం పనులు జోరుగా కొనసాగుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం 25 కోట్లతో చేపట్టిన పనులు లో భాగంగా విఐపి ఘాట్ ఆవరణలో నిర్మిస్తున్న పుష్కర ఘాట్ ని అధికారులు పర్యవేక్షణ చేస్తున్నారు. కాళేశ్వరం దేవాలయంలో శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి నెలకొని ఉన్నారు. శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర దేవాలయం ప్రసిద్ధి చెందింది. ఇక్కడ మూడు నదుల సంగమం ఏర్పడడంతో ఈ నెలలో చేపట్టిన పుష్కరాలకు ప్రత్యేక ప్రాముఖ్యత నెలకొంది. తెలంగాణలో మరో కుంభమేళా జరిగే అవకాశం నెలకొంది. ఇక్కడికి మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల భక్తులు ప్రతినిత్యం దర్శనం చేసుకుంటుంటారు. ఈ దేవాలయంలో శివలింగము ముక్తేశ్వర లింగం ఒకే పానిపట్టంపై ఉండటంలో ఒక ప్రత్యేకత చోటు చేసుకుంది. ఒకే పానిపట్టంపై రెండు లింగాల దర్శనం అవ్వడం ఎక్కడ కనిపించకపోవడం ఇది ప్రత్యేకత. ఏ శివాలయంలో నైనా ఒకే శివలింగం కలిగి ఉంటుంది. దీంతో భక్తులు దర్శనం చేసుకుని తరిస్తుంటారు. ఈ నెలలో పుష్కరాలు రావడంతో భక్తులు ఒక మహాభాగ్యంగా భావిస్తున్నారు. ప్రభుత్వం ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేస్తుంది. హనుమకొండ నుండి ప్రతిరోజు 24 గంటలు కాళేశ్వరానికి ఆర్టీసీ బస్సులు నడిపిస్తూ ఉంటుంది. హనుమకొండ నగరం నుండి 100 కిలోమీటర్ల దూరంలో ఈ దేవాలయం ఉంది.

## శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి ఆలయంలో భక్తులకు నిత్య అన్నదానం

వరంగల్ మే 4, (ప్రభాత ఉదయం బ్యూరో): ఉమ్మడి వరంగల్ జిల్లాలో శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి వారి ఆలయంలో భక్తులకు నిత్యా అన్నదానాన్ని ఆలయ అధికారులు ఏర్పాటు చేశారు. ఆలయానికి వచ్చిన భక్తులకు సుమారు ప్రతిరోజు 100 మందికి నిత్య అన్నదానం పంపిణీ చేస్తున్నారు. కొన్ని సంవత్సరాలు నుండి అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారని ,ఆలయానికి వచ్చిన భక్తులు స్వామివారిని దర్శనం చేసుకున్నాక ఆలయంలోనే టోకెన్లు ఆలయ అధికారులు ఇస్తున్నారు.





## లోయలో పడిన సైనిక వాహనం

### ముగ్గురు జవాన్ల మృతి

శ్రీనగర్ మే 4 (ప్రభాత ఉదయం): జమ్మూ కశ్మీర్‌లో తీవ్ర విషాదం చోటుచేసుకుం. ముగ్గురు సైనిక సిబ్బం ప్రయాణిస్తున్న ఆర్మీ వాహనం అదుపుతప్పి లోత్కెన లోయలో పడిపోవడంతో వారు దుర్మరణం పాలయ్యారు. ఈ దుర్ఘటన రాంబన్ జిల్లాలో ఆదివారం ఉదయం జరిగిం. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, జమ్మూ నుంచి శ్రీనగర్‌కు వెళుతున్న సైనిక కాన్వాయ్‌లోని ఒక ట్రక్కు, జాతీయ రహదారి 44పై ప్రయాణిస్తోంది. చష్మా సమీపంలోకి రాగానే డ్రైవర్ వాహనంపై నియంత్రణ కోల్పోయాడు. దీంతో ట్రక్కు రోడ్డు పక్కనే ఉన్న దాదాపు 700 అడుగుల లోత్కెన లోయలోకి దూసుకెళ్లింది. సమాచారం అందుకున్న వెంటనే సైన్యం, స్థానిక పోలీసులు, రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన దళం బృందాలు, స్థానిక వాలంటీర్లు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని సంయుక్తంగా సహాయక చర్యలు చేపట్టారు. అయితే, లోయలో పడిన వాహనంలో ఉన్న ముగ్గురు సైనికులు అప్పటికే మరణించినట్లు గుర్తించారు. ప్రమాద తీవ్రతకు వాహనం పూర్తిగా నుజ్జునుజ్జయినట్లు అధికారులు తెలిపారు. మరణించిన వారిని సిపాయిలు అమిత్ కుమార్, సుజీత్ కుమార్, మన్ బహదూర్‌గా గుర్తించారు. వారి మృత దేహాలను లోయ నుంచి వెలికితీసే ప్రక్రియ కొనసాగుతోందని అధికారులు పేర్కొన్నారు. ఇటీవలి కాలంలో జమ్మూ కశ్మీర్‌లోని ఈ ప్రాంతంలో ఇలాంటి ప్రమాదాలు జరగడం ఆందోళన కలిగిస్తోంది. గత మార్చి నెలలో కూడా రాంబన్, రియాసి జిల్లాల్లో వేర్వేరు ఘటనల్లో వాహనాలు లోయల్లో పడి పలువురు ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. "RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608